ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 25.06.2026 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈరోజు నుంచి తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం ప్రారంభం అయ్యింది.

2. కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ తో తెలంగాణ , ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ముఖ్యమంత్రులు కర్నాటకలో సమావేశమై మూడు రాష్ట్రాల నీటి సమస్యలపై చర్చిస్తున్నారు.

3. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల బీమాకు సంబంధించి ఈ సాయంత్రం హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో వివిధ బ్యాంకులతో అవగాహన ఒప్పందం చేసుకుంటారు.

4. ఈరోజు రాష్ట్రంలోని ఏడు జిల్లాలలో అకకడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, హైదరాబాద్ ప్రాంతీయ వాతావరణ కేంద్రం పసుపురంగు హెచ్చరిక జారీచేసింది.

**ఎస్ఐఆర్**

ఈరోజు నుంచి తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ తో సహా పలురాష్ట్రాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం ప్రారంభ మైంది. వచ్చేనెల 24వ తేదీ వరకు ఈ సర్వే

కొనసాగుతుంది. బూత్ లెవల్ అధికారులు నేరుగా ఇళ్లకు వచ్చి ఓటరు వివరాలను సేకరిస్తారు. సర్వేలో భాగంగా అధికారులు ఓటర్లకు కొత్త ఫారాలు అందజేస్తారు. పాత ఓటరు జాబితాతో పాటు 2002 ఓటరు జాబితాను ప్రాతిపదికగా తీసుకుని మ్యాపింగ్ నిర్వహిస్తారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం , జాబితాలోని తప్పులను , లోపాలను సరిచేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం. ఈ సర్వేలో భాగంగా అధికారులు అడిగిన వివరాలను స్పష్టంగా అందజేయడం, నిర్దేశిత పత్రాలను సమర్పించడం ద్వారా మీ ఓటు గల్లంతు కాకుండా జాగ్రత్త పడవచ్చని అధికారులు సూచించారు.

డెస్క్

**జలం భేటీ**

కర్ణాటకలో కొద్దిసేపటి క్రితం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ తో తెలంగాణ , ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి , చంద్రబాబు నాయుడు, శివకుమార్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మూడు రాష్ట్రాల జలవనరుల శాఖ మంత్రులు , ఇరిగేషన్ అధికారులు కూడా పాల్గొన్నారు. మూడు రాష్ట్రాలకు సంబంధించిన నీటి సమస్యలపై ఈ సమావేశంలో చర్చిస్తున్నారు.

**డెస్క్**

**బీమా**

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు బీమా రక్షణ కల్పించే లక్ష్యంతో ఈ సాయంత్రం హైదరాబాద్‌లో ముఖ్యమైన ఒప్పందం కుదరనుంది. తెలంగాణ ప్రభుత్వ ఆర్థిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు బీమా సదుపాయం కల్పించే విషయంలో పాల్గొనే బ్యాంకులతో ఒప్పంద పత్రాలపై సంతకాలు చేయనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో సహా పలువురు రాష్ట్ర మంత్రుల సమక్షంలో ఈ ఎంఓయూ కార్యక్రమం జరగనుంది.

డెస్క్

**సీతక్క**

ములుగు జిల్లా, ఏటూరునాగారం మండలంలోని రామన్నగూడెం గోదావరి కరకట్ట పనులను మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ టోర్కడే హేమంత్ సహదేవరావు , ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టొప్పో లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో గోదావరి వరదల కారణంగా పరివాహక ప్రాంత ప్రజలు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని జీవిస్తున్నారని , దాన్ని నివారించేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు.

బైట్ - సీతక్క

పిటిసి, ములుగు

**ఆహ్వానం**

మాదక ద్రవ్యాల వ్యతిరేక దినం సందర్భంగా ఈ నెల 26న హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'నషాముక్త్ భారత్'కార్యక్రమంలో పాల్గొనాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కలిసి దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నిర్వహించిన నషాముక్త్ భారత్ కార్యక్రమాలపై వార్షిక నివేదిక అందించారు. అనంతరం గవర్నర్... ఎస్సీ , ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమానికి చేపట్టిన కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ముందస్తు షెడ్యూల్ కారణంగా 26న నషాముక్త్ భారత్ కార్యక్రమానికి హాజరు కాలేనని.. జులై 2న వరంగల్‌లో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమానికి వస్తానని గవర్నర్ తెలిపారు.

డెస్క్

**బోనాలు**

తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన ఆషాఢ మాస బోనాల ఉత్సవాలను ఈ ఏడాది మూడు కార్పోరేషన్ల పరిధిలో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. బోనాల ఉత్సవాల సమన్వయ సమావేశం నిన్న ఎంసీఆర్ హెచ్‌ఆర్డీఐలో జరిగింది. లండన్ పర్యటనలో ఉన్న దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జూమ్ వేదికగా ఈ

సమావేశంలో పాల్గొని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. మంత్రులు పొన్నం ప్రభాకర్ , అజారుద్దీన్, డీజీపీ సీవీ ఆనంద్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తో సహా అన్ని శాఖల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. జూలై 16 నుండి ఆగస్టు 13 వరకు హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల పరిధిలో బోనాల ఉత్సవాలు జరుగుతాయి. గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి దేవాలయంలో జూలై 16న ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు.

డెస్క్

**సర్ సిరిసిల్ల**

సర్ ప్రక్రియలో భాగంగా బీఎల్ఓలు అర్హులైన ప్రతి ఒక్కరికి సహకారం అందించాలని , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చింతల్ తానా గ్రామంలో అవగాహన సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ...

బైట్ - ఆది శ్రీనివాస్

పిటిసి, సిరిసిల్ల

**నషా ముక్త్ కరీంనగర్**

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నియంత్రణ వారోత్సవాలలో భాగంగా కరీంనగర్లో నిర్వహించిన ర్యాలీని పోలీసు కమిషనర్ గౌస్ ఆలం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ...

బైట్ - కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

పిటిసి, కరీంనగర్

**వాతావరణం**

ఈరోజు ఆదిలాబాద్ , కొమురం భీం ఆసిఫాబాద్ , మంచిర్యాల, నిర్మల్, నారాయణ పేట , జోగులాంబ గద్వాల్ జిల్లాలలో అకకడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ,

హైదరాబాద్ ప్రాంతీయ వాతావరణ కేంద్రం పసుపురంగు హెచ్చరిక జారీ చేసింది. వారం రోజుల పాటు రాష్ట్రంలో ఇదే పరిస్థితి ఉంటుందని పేర్కొంది.

**పీఎస్**

**సూచనలు**

వాతావరణ శాఖ సూచన ప్రకారం నిర్మల్ జిల్లా వ్యాప్తంగా వర్షపాతం తక్కువగా ఉన్నందున రైతులు ఆరుతడి పంటలైన పెసర , మినుము వేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ ఆకాశవాణి తో మాట్లాడుతూ చెప్పారు

బైట్ – అంజి ప్రసాద్

పిటిసి, నిర్మల్

**సర్ నల్గొండ**

అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించేందుకే ఎస్ఐఆర్ కార్యక్రమం చేపట్టామని నల్లగొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ పలు ప్రాంతాలలో జరుగుతున్న సర్ ప్రక్రియను పర్యవేక్షించారు.

పిటిసి, నల్గొండ

**నషా ముక్త్ ర్యాలీ**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం , అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ ఆదాలత్ సర్కిల్ నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ జెండా ఊపి ప్రారంభించారు.

పిటిసి, వరంగల్

**సర్**

ఆసిఫాబాద్ జిల్లాలో ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ప్రారంభమైంది. జనకాపూర్ లో "సర్" ప్రక్రియను జిల్లా కలెక్టర్ కే.హరిత పర్యవేక్షించారు.

పిటిసి, ఆసిఫాబాద్

**సెస్**

సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘం (సెస్) సంస్థ 12 ఏళ్ల పరిపాలనపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీని ప్రకారం 12 ఏళ్లలో సెస్ పాలకవర్గాలు తీసుకున్న నిర్ణయాలపై విచారణ చేపట్టనున్నారు.

పిటిసి, సిరిసిల్ల

**పరిహారం**

హైదరాబాద్ జిల్లాలో రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్ భూ నిర్వాసితులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించింది. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ కదిరవన్ పలని నిర్వాసితులకు చెక్కులను పంపిణీ చేశారు.

పిటిసి, హైదరాబాద్

**కోర్టు**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కమ్ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు న్యాయశాఖ కార్యదర్శి బి.పాపిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

పిటిసి, సిరిసిల్ల

**రివ్యూ**

వరంగల్ జిల్లాలోని విద్యా సంస్థలలో పని చేస్తున్న ఎంఐఎస్ కోఆర్డినేటర్లు , కేర్‌టేకర్లు, సీఆర్‌పీలు, ఐజీఆర్‌పీ, ఏఎన్ఎంలు, హాస్టల్ సిబ్బంది పనితీరు మెరుగుపరచుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. కొంతమంది సిబ్బంది పనితీరు ఆశించిన స్థాయిలో లేదన్న కలెక్టర్ , విద్యార్థులతో మర్యాదపూర్వకంగా , స్నేహపూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారు.

పిటిసి, వరంగల్